# శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం

**పశు పరిశోధనా స్థానం, లాంఫారం, గుంటూరు-522034, ఫోన్:+91-863-2524085**

## <u>బహిరంగ వేలం ప్రకటన</u>

పశు పరిశోధనా స్థానం, లాంఫారం, గుంటూరులో క్రింద పేర్కొన్న వాటికి తేది 20.07.2017న బహిరంగ వేలం నిర్వహించబడును కావున ఆసక్తి కలవారు పాల్గొనవచ్చు. ఇతర వివరముల కొరకు పని దినములలో కార్యాలయం లో సంప్రదించగలరు లేదా యూనివర్సిటీ వెబ్ సైట్ లో (www.svvu.edu.in) పొందగలరు .

| వరుస సంఖ్య | వివరములు | ధరావత్తు | సమయం |
|---|---|---|---|
| 1 | 30 సంవత్సరాల వయస్సు కల జామయులు చెట్లు అమ్మకం. | రూ.5000.00 | ఉదయం 10.00 గంటలుకి |
| 2 | శిధిలావస్థకు చేరిన 09 పశువుల షెడ్లు పడగొట్టి స్క్రాప్ ని తీసుకుపోవుట | రూ.2000.00 | మధ్యాహ్నం 02.00 గంటలుకి |

సం/ ఆఫీసర్ ఇన్ ఛార్జ్

**శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం**

**పశు పరిశోధనా స్థానం**

**లాంఫారం**

**గుంటూరు -522034,ఆంధ్ర ప్రదేశ్**

**ఫోన్:+91-863-2524085**

Lr.No.:F/Auction/01/LRS-Gnt./2017-18 తేది:03.07.2017

## బహిరంగ వేలం ప్రకటన

పశు పరిశోధనా స్థానం, లాంఫారం, గుంటూరు వారి పశుగ్రాస క్షేత్రంలోని సుమారు 30 సంవత్సరాల వయస్సు గల జామయులు చెట్లను క్రింది షరతులతో అమ్ముటకు తేది 20 జులై 2017 ఉదయం 10.00 గంటలకు పశు పరిశోధనా స్థానం, లాంఫారం, గుంటూరు కార్యాలయం నందు బహిరంగ వేలంపాట నిర్వహించబడును. కావున ఆసక్తి కలవారు వేలంపాటలో పాల్గొనవచ్చు.

### షరతులు:

1. వేలం నందు ప్రకటించిన చెట్లను యధాతథంగా అమ్మబడును.
2. కేవలం జామయులు చెట్లను మాత్రమే నేలమట్టంవరకు నరుక్కోవలెను. ఇతర చెట్లు (చింత, వేప, దిరిసనం చెట్లను) తాకరాదు.
3. జామయులు చెట్లకు సంబందించిన మిగిలిపోయిన కొమ్మలు మరియు ఆకులు/చెత్తని ఈ ఫారం పరిసరాల నుంచి పాటదారుడు తన సొంత ఖర్చులతో తొలగించవలెను.
4. వేలం లో పాల్గొను వారు వేలం పాటకు ముందుగా రూ.5000.00 (అక్షరములా ఐదు వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు పైకము కట్టవలెను.
5. వేలంలో నెగ్గిన వారు వేలం ముగిసిన వెంటనే పాట సొమ్ములో 25% చెల్లించవలెను. మిగిలిన మొత్తము పైకమును పాట ముగిసిన నాలుగు రోజులలో అనగా 24.07.17 తేది సాయంత్రం 4.00 గంటల లోపు ఆఫీస్ నందు చెల్లించి రశీదు పొందగలరు. అలా చెల్లించని యెడల ధరావత్తు పైకము మరియు పాట రోజున కట్టిన 25 % సొమ్ము తిరిగి ఇవ్వబడదు. పై వేలం రద్దుపరిచి తిరిగి వేలం నిర్వహించబడును.
6. వేలం లో నెగ్గని వారి ధరావత్తు పైకమును వేలం ముగిసిన వెంటనే తిరిగి చెల్లించబడును.
7. పాట పూర్తి పైకము చెల్లించిన తరువాత మాత్రమే చెట్లను నరుకుటకు మరియు రవాణాకి అనుమతించబడును.
8. చెట్లను నరకటం, లోడింగ్ అన్ లోడింగ్ మరియు రవాణా పూర్తి భాద్యత నెగ్గిన పాటదారుడిదే.
9. ఫారెస్ట్ డిపార్టుమెంట్ , టాక్స్ డిపార్ట్ మెంట్స్ నుంచి ఏవైనా అనుమతులు అవసరమైనచో వాటిని పాటదారుడే పొందవలెను.
10. చెట్లను నరకటం మరియు రవాణాని కార్యలయపు పని వేళలలో అనగా ఉదయం 08.00 గం. నుంచి సాయంత్రం 04.00గం. లోపు మాత్రమే చేయవలెను.
11. చెట్లను నరుకుట మరియు రవాణా చేయు మొత్తం పనిని 15 రోజులలో పూర్తి చేయవలెను చేయలేని యెడల ఆలస్యపు రుసుము క్రింద 15 రోజుల తరువాత ప్రతి రోజుకి 150 రూపాయలు చెల్లించవలెను.
12. పాటదారులు ఫారం లోని భవనాలు, పంటలు, పశువులకు ఏ ఇతర ఆస్తిపాస్తులకు నష్టం కలుగచేయరాదు. ఒకేవేళ తెలిసి గాని తెలియక గాని నష్టం కలగచేసినచో దాని పూర్తి విలువ పాటదారుని వద్ద నుండి వసూలు చేయు అధికారం ఈ కార్యాలయము వారికి కలదు.
13. వేలం పై తుది నిర్ణయం చేయు సర్వ అధికారములు వేలం కమిటీకి కలవు.

సం/ఆఫీసర్ ఇన్ ఛార్జ్

పశు పరిశోధనా స్థానం, లాం ఫారం, గుంటూరు

నకలు-కు :

1. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఫారెస్ట్ డిపార్టుమెంటు, గుంటూరు రీజియన్, గుంటూరు.
2. పంచాయితీ కార్యాలయము- లాం , తాడికొండ , గోరంట్ల
3. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం (ఆచార్య యన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం), లాం, గుంటూరు.
4. ఉద్యాన పరిశోధన స్థానం (డా|| వై. యస్. ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం), లాం, గుంటూరు.
5. కృషి విజ్ఞాన కేద్రం , లాం, గుంటూరు.
6. మండల రెవిన్యూ ఆఫీస్ , తాడికొండ
7. మండల అభివృద్ధి అధికారి కార్యాలయం , తాడికొండ
8. వేలం కమిటీ సబ్యులకు

## శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం

## పశు పరిశోధనా స్థానం

లాంఫారం

గుంటూరు -522034,ఆంధ్ర ప్రదేశ్

ఫోన్:+91-863-2524085


Lr.No.:F/Auction/02/LRS-Gnt./2017-18 తేది:03.07.2017

### బహిరంగ వేలం ప్రకటన

పశు పరిశోధనా స్థానం, లాంఫారం, గుంటూరుకు చెందిన శిధిలావస్థకు చేరిన 09 పశువుల షెడ్లు/పాత భవనములను పడగొట్టి స్క్రాప్ ని తీసుకోవుటకు క్రింది షరతులతో తేది 20 జులై 2017 మధ్యాహ్నం 02.00 గంటలకు పశు పరిశోధనా స్థానం, లాంఫారం, గుంటూరు కార్యాలయం నందు బహిరంగ వేలంపాట నిర్వహించబడును. కావున ఆసక్తి కలవారు వేలంపాటలో పాల్గొనవచ్చు.

### షరతులు:

1. వేలం నందు ప్రకటించిన శిధిలావస్థకు చేరిన పశువుల షెడ్లు/పాత భవనములను యధాతధంగా (**ఉన్నవి ఉన్నట్లుగా**) వేలం వెయ్యబడును.
2. వేలం లో పాల్గొను వారు వేలం పాటకు ముందుగా రూ.2000.00 (అక్షరములా రెండు వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు పైకము కట్టవలెను.
3. వేలంలో నెగ్గిన వారు వేలం ముగిసిన వెంటనే పాట సొమ్ములో **25%** చెల్లించవలెను. మిగిలిన మొత్తము పైకమును పాట ముగిసిన నాలుగు రోజులలో అనగా 24.07.17 తేది సాయంత్రం **4.00** గంటల లోపు ఆఫీస్ నందు చెల్లించి రశీదు పొందగలరు. అలా చెల్లించని యెడల ధరావత్తు పైకము మరియు పాట రోజున కట్టిన **25 %** సొమ్ము తిరిగి ఇవ్వబడదు. పై వేలం రద్దుపరిచి తిరిగి వేలం నిర్వహించబడును.
4. వేలం లో నెగ్గని వారి ధరావత్తు పైకమును వేలం ముగిసిన వెంటనే తిరిగి చెల్లించబడును.
5. పాట పూర్తిఅయిన తరువాత వారు పాడుకొన్న భవనాలకు/షెడ్లుకు పని పూర్తి అయ్యేవరకు పాటదారుడు సొంత కాపలా పెట్టుకోవచ్చు. వాటి కాపలా బాధ్యత ఈ కార్యాలయంనకు సంబంధం లేదు.
6. పాట పూర్తి పైకము చెల్లించిన తరువాత మాత్రమే పనిని ప్రారంభించుటకు అనుమతించబడును.
7. పాటదారుడు వారు పాడుకొన్నషెడ్లు/భవనాలను నేలమట్టం చేసి అందులోని వస్తువులను/స్క్రాప్ ని వారి సొంత ఖర్చులతో తరలించుకోవలసి ఉంటుంది.
8. పాటదారుడు లేదా అతనికి కి సంబంధిన వ్యక్తులు కార్యలయపు పని వేళలలో అనగా ఉదయం 08.00 గం. నుంచి సాయంత్రం 04.00గం. లోపు మాత్రమే వారు పాడుకొన్న షెడ్లు/భవనాలకు సంభదించిన స్క్రాప్/వస్తువులను కేవలం కార్యాలయపు ప్రధాన ద్వారం లేదా కార్యాలయపు అధికారి నిర్దేశించిన ద్వారం ద్వారా మాత్రమే తరలించుకోవలెను .
9. షెడ్లు/ భవనాలు పడగొట్టటం మరియు స్క్రాప్ ని తరలించటం మొత్తం పనిని తేది 24.07.**2017** నుంచి 40 రోజులలో పూర్తి చెయ్యవలెను.
10. పాటదారులు ఫారం లోని భవనాలు, పంటలు, పశువులకు ఏ ఇతర ఆస్తిపాస్తులకు నష్టం కలుగచేయరాదు. ఒకేవేళ తెలిసి గాని తెలియక గాని నష్టం కలగచేసినచో దాని పూర్తి విలువ పాటదారుని వద్ద నుండి వసూలు చేయు అధికారం ఈ కార్యాలయము వారికి కలదు.
11. వేలం పై తుది నిర్ణయం చేయు సర్వ అధికారములు వేలం కమిటీకి కలవు.

***సం/- ఆఫీసర్ ఇన్ ఛార్జ్***

పశు పరిశోధనా స్థానం, లాం ఫారం, గుంటూరు

నకలు-కు :

1. పంచాయితీ కార్యాలయము- లాం , తాడికొండ , గోరంట్ల
2. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం (ఆచార్య యన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం), లాం, గుంటూరు.
3. ఉద్యాన పరిశోధన స్థానం (డా|| వై. యస్. ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం), లాం, గుంటూరు.
4. కృషి విజ్ఞాన కేద్రం , లాం, గుంటూరు.
5. మండల రెవిన్యూ ఆఫీస్ , తాడికొండ
6. మండల అభివృద్ధి అధికారి కార్యాలయం , తాడికొండ
7. వేలం కమిటీ సభ్యులకు